## నేడు విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనం ప్రారంభం

నేరేడుచర్ల, ఆగస్టు 10 : పట్టణంలో నూతనంగా నిర్మించిన విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనాన్ని నేడు ప్రారంభించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి పోతుగంటి సత్యనారాయణ శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. పట్టణానికి చెందిన కొణతం గోపిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కొణతం కృష్ణారెడ్డి –సంధ్య దంపతులు అయ్యప్ప స్వామి ఆలయం వెనుక 125 గజాల స్థలాన్ని సంఘం భవన నిర్మాణానికి విరాళంగా అందజేయగా నిర్మాణం పూర్తి చేసినట్లు వారు తెలిపారు. ప్రారంభోత్సవానికి మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుంటకండ్ల దామోదర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య తదితరులు హాజరవుతారని తెలిపారు.

ANURAG ENGINEERING COLLEGE
(An Autonomous Institution)
(Accredited by NAAC A+, Approved by AICTE, New Delhi, Affiliated to JNTUH)
Ananthagiri (V & M), Kodad, Suryapet (Dt.)
www.anurag.ac.in Mobile: 98487 22701, 99899 76767
CORRIGENDUM
NOTIFICATION FOR ADMISSION INTO FIRST YEAR B.TECH UNDER 'B' CATEGORY SEATS FOR ACADEMIC YEAR: 2024-25
Candidates seeking admissions into First Year B.Tech. for the Academic Year 2024-25 (15% Management quota and 15% NRI quota) in the following courses as per AICTE approval of intake.

| B.Tech: | ECE | CSE | CSM | EEE | Civil | IT |
|---|---|---|---|---|---|---|
| | 36 | 54 | 36 | 09 | 09 | 18 |

Admissions to the following are subjected to the outcome of the Honorable Courts and clearance from the Govt. of Telangana.

| Course | Adjusted seats | B-Category seats |
|---|---|---|
| CSE | 120 | 36 |
| CSM | 120 | 36 |

The students can apply by taking application form either from the college website or college office on or before 17-08-2024. Application fee Rs. 500/- and the tuition fee Rs.90,000/-. The admissions will be made as per the orders of the Govt. of Telangana and guidelines given by the competent authority.
Date: 09-08-2024 Sd/- Principal
Engineering Engineers

केनरा बैंक Canara Bank
Syndicate
ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్ నార్త్, రికవరీ సెక్షన్, హైదరాబాద్, IV అంతస్తు, శాంతి థియేటర్ ఎదురుగా, నారాయణగూడ, హైదరాబాద్ - 500029, సెల్: 9440492936
అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ క్రెడిటార్‌కు కుదువ పెట్టబడిన చరాస్తుల అమ్మకం కొరకు ఇ–వేలం అమ్మకం ప్రకటన
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, M/s భద్ర నేచురల్ ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిజిష్టర్ ఆఫీస్ - సర్వే నెం. 303/A, పెదకాపర్తి, చిట్యాల (మం॥), నల్గొండ జిల్లా, తెలంగాణ - 508114, డైరెక్టర్లు & హామీదారులు శ్రీమతి సిహెచ్.కిరణ్మయి, W/o శ్రీ సిహెచ్.సహదేవరావు, H.No. -A-9, NSP క్యాంప్, సాయిబాబా గుడి వెనుక వైపు, హుజూర్‌నగర్, నల్గొండ - 508 204, శ్రీ Ch.P.A.S.చౌదరి, S/o శ్రీ సిహెచ్.సహదేవరావు, H.No. A-9, NSP క్యాంప్, సాయిబాబా గుడి వెనుక వైపు, హుజూర్‌నగర్, నల్గొండ - 508204, శ్రీ సిహెచ్.శ్రీహరి, S/o స్వర్గీయ సుబ్బారావు, H.No. 18-158/1, దీక్షితనగర్, హుజూర్‌నగర్ మండలం, నల్గొండ - 508204, శ్రీ అరబండి కృష్ణారావు, S/o శ్రీ వెంకట రామయ్య, H.No. A-9, NSP క్యాంప్, సాయిబాబా గుడి వెనుక వైపు, హుజూర్‌నగర్, నల్గొండ - 508204, శ్రీమతి ఎం.సరిత W/o స్వర్గీయ ఎం.రామ్‌గోపాల్‌రావు, H.No. 1-3-68, ప్లాట్ నెం. 203, హేమ భాస్కర రెసిడెన్సీ, వీధి నెం. 6, హబ్సిగూడ, హైదరాబాద్ - 500007, శ్రీ చావ సహదేవరావు, S/o శ్రీ చావ నారాయణ, H.No. A-9, NSP క్యాంప్, సాయిబాబా గుడి వెనుక వైపు, హుజూర్‌నగర్, నల్గొండ - 508204, శ్రీ మడతనపల్లి నర్సింహరావు S/o శ్రీ ఎం.వీరయ్య, చైతన్య స్కూల్ వీధి, బస్సుస్టాండ్ దగ్గర, హుజూర్‌నగర్, నల్గొండ - 508204, శ్రీమతి అరబండి సీతమ్మ W/o శ్రీ వెంకట రామయ్య, H.No. A-9, NSP క్యాంప్, సాయిబాబా గుడి వెనుక వైపు, హుజూర్‌నగర్, నల్గొండ - 508204, M/s భద్ర నేచురల్ ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్, H.No. 2-2-374/32/A, ప్లాట్ నెం. 32, గ్రౌండ్ ఫ్లోర్ శ్రీ సాయినగర్, రోడ్డు నెం.8, నాగోలు, హైదరాబాద్- 500068, ప్లాట్ నెం. 38 40 నెం.161, బృందావన్ కాలనీ, నర్సింగి, గండిపేట మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ - 500075, ప్రాతినిధ్యం వహిస్తున్న దీని ప్రొప్రైటర్ & రుణగ్రహీత భూక్య సురేష్ నాయక్, S/o లక్ష్మణ్ సింగ్, Drt 11/41 KMC క్యాంపస్, వరంగల్, తెలంగాణ - 506007 వారి నుండి కెనరా బ్యాంక్‌కు గల బకాయి 11–10–2023 నాటికి రూ. 12,98,53,152.95 (పన్నెండు కోట్ల తొంభై ఎనిమిది లక్షల యాభై మూడు వేల ఒక వంద యాభై రెండు రూపాయల తొంభై ఐదు పైసలు మాత్రమే)లు మరియు దానిపై 11-10-2023 నుండి వర్తింపచేయని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలను రాబట్టుకొనే నిమిత్తం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు కుదువ/ఛార్జి చేయబడిన దిగువ తెలిపిన చరాస్తులను కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనపర్చుకున్నారు మరియు వాటిని 28 ఆగస్టు, 2024 "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" మరియు "అక్కడ ఏముంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడుతుంది.
చరాస్తుల యొక్క వివరణ మరియు వివరాలు
ఇంపోర్టెడ్ ఫుడ్ & బేవరేజ్ మ్యానుఫేక్చరింగ్ యూనిట్
(i) ఫ్రూట్ చిప్స్ అండ్ ఫ్లేక్స్ డ్రైయింగ్ మరియు ఫ్రయింగ్ ఎక్విప్‌మెంట్ (100 కెజి/గంట)
(ii) ఫ్రూట్ పీలింగ్ అండ్ డీకోరింగ్ ఎక్విప్‌మెంట్ (400 ఫ్రూట్స్/గంట)
(iii) ఫ్రూట్ మరియు వెజిటబుల్ స్లైసింగ్ ఎక్విప్‌మెంట్ (400 ఫ్రూట్స్/గంట)
(iv) 60 TR చిల్లింగ్ ప్లాంట్ విత్ హిటాచి వాటర్ కూల్డ్ స్క్రూ రకం కంప్రెసర్స్ మరియు 30 కన్నా ఎక్కువ ఇంపోర్టెడ్ మెషినరీ ఐటమ్స్, ల్యాబరేటరీ, చిల్లెర్స్ మరియు కోల్డ్ స్టోరేజీస్ ప్యాక్టరీ మెషినరీ మరియు తెలంగాణ (హైదరాబాద్ - విజయవాడ రహదారి పైన), చిట్యాల మండలం, పెదకాపర్తి గ్రామం వద్ద ఎక. 2.2 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించిన స్టోరేజీ.
రిజర్వు ధర: రూ. 7,83,28,000/- ధరావత్తు: రూ. 78,32,800/-
ఇ–వేలం తేదీ & సమయం: 28.08.2024 & ఉ 11–30 గం॥ల నుండి మ. 12–30 గం॥లు
ధరావతు డిపాజిట్‌కు చివరి తేదీ. 26.08.2024 సా. 5–00 గం॥లు
రిజర్వు ధరలో 10% మొత్తాన్ని ధరావతుగా అధీకృత అధికారి, కెనరా బ్యాంక్ వారి పేరిట తీసిన డిమాండ్ డ్రాఫ్టు రూపంలో డిపాజిట్ చేయవలెను. లేదా కెనరా బ్యాంక్ ఖాతా నెం. 209272434, ఐఎఫ్ఎస్‌సి కోడ్:CNRB0008316 వారి ఖాతాకి జమ అయ్యేలా RTGS/NEFT/ ఫండ్ ట్రాన్స్‌ఫర్ రూపంలో 26.08.2024న సా. 5-00 గం॥లకు లేదా ఆలోగా డిపాజిట్ చేయవలెను. ★ బ్యాంక్‌కు తెలిసిన ఎన్‌కంబ్రెన్స్‌లు లేవు.
గమనిక: 25.08.2024న ఉ. 11.00 గం॥లు మరియు మ. 3.00 గం॥ల మధ్య అధీకృత అధికారి యొక్క ముందస్తు అనుమతితో ఆస్తిని తనిఖీ చేసుకొనవచ్చును.
ప్రత్యేక సూచన/హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకండ్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత విచక్షణతో నివారించుకోవలెను. ఏదేని లోపాలకి/వైఫల్యానికి (ఇంటర్నెట్ అంతరాయం, విద్యుత్ అంతరాయం వగైరా)లకు కెనరా బ్యాంక్ గాని లేదా సర్వీస్ ప్రొవైడర్ గాని ఎలాంటి బాధ్యత వహించరు. ఇలాంటి పరిస్థితి రాకుండా నివారించుటకు బిడ్డర్లు బ్యాకప్, విద్యుత్తు సరఫరా మరియు అవసరమైన అన్ని ఏర్పాట్లు/ ప్రత్యామ్నాయాలను ఏర్పాటుచేసుకొనవలెను. తద్వారా ఆలాంటి పరిస్థితులను అధిగమించి వేలంలో విజయవంతంగా వారు పాల్గొనడానికి వీలు అవుతుంది.
తదుపరి వివరాలకు సంప్రదించండి: చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, హైటెక్ అగ్రికల్చర్ ఫైనాన్స్ బ్రాంచి, టెలిఫోన్ నెం. 040-23438636/637, సెల్: 9479940406
తేది: 09.08.2024, ప్రదేశం: హైదరాబాద్. అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

హుజూర్‌నగర్ రూరల్ : గోపాలపురంలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్, సిబ్బంది

## పారిశుధ్యంలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి

- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్

హుజూర్‌నగర్ రూరల్, ఆగస్టు 10 : పారిశుధ్యంలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ నిరంజన్ అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో నిర్వహిస్తున్న హెల్త్‌క్యాంపును శనివారం ఆయన సందర్శించారు. గ్రామంలో తిరుగుతూ దోమల నివారణ, డ్రై డేపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. దోమ తెరలు వాడి సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కల్యాణి, సీహెచ్‌ఓ పద్మ, హెల్త్ అసిస్టెంట్ ఇందిరాల రామకృష్ణ, ఝాన్సీ, ఆశ కార్యకర్తలు యశోద, విజయ, నాగేంద్ర, జానకి, వీరనాగమ్మ, సత్యవతి తదితరులు న్నారు.

### తండా వాసులకు వైద్య పరీక్షలు

అర్వపల్లి : మండలంలోని కాసర్లపహాడ్ పంచాయతీ పరిధిలోని పడమటి తండా వాసులకు శనివారం ఇమ్యూనైజేషన్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా తండావాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. సిబ్బంది గౌతిమ, రమణ ఉన్నారు.

## 50 ఏండ్ల ప్రస్థానంలో అనేక పోరాటాలు : యూటీఎఫ్

జెండా ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

కోదాడటౌన్, ఆగస్టు 10 : యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యూటీఎఫ్) 50 ఏండ్ల ప్రస్థానంలో అనేక పోరాటాలు చేశామని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్ రాములు అన్నారు. పట్టణ యూటీఎఫ్ కార్యాలయంలో ఆ సంఘం ఆవిర్భావ దినోత్సవ స్వర్ణోత్సవ పతాకాన్ని శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం డివిజన్ యూటీఎఫ్ సీనియర్ నాయకుడు గడ్డం వెంకట్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు సోంబాబు, ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి ఎన్.నాగేశ్వర్‌రావు, ఆడిట్ కమిటీ సభ్యుడు చిలక రమేశ్, బాధ్యులు మాతంగి శ్రీనివాస్, పిచ్చయ్య, మండ ఉపేందర్, ఆంజనేయులు, బాలరాజు, మాదాసు బాబు, శ్రీను, గోవర్ధన్, బావసింగ్, సుబ్బారావు, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జీటీలకు న్యాయం చేయాలి : డీటీఎఫ్

సూర్యాపేట అర్బన్, ఆగస్టు 10 : రాష్ట్రవ్యాప్తంగా పని చేస్తున్న ఎస్జీటీలకు ప్రాథమిక పాఠశాలల్లో హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేసి న్యాయం చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సోమయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య, ప్రధాన కార్యదర్శి బీవీ రావు, దశరథ రామారావు, వెంకటేశ్వర్లు, యోగానంద్, కవిత, వేణు, వెంకటేశ్వర్లు, రమణ, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

### ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తులు

హుజూర్‌నగర్, ఆగస్టు 10 : రాష్ట్ర దేవాదాయ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం మండల పరిధిలోని లింగగిరి సీతారామచంద్రస్వామి ఆలయ ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఈఓ కొండారెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ఈ నెల 23వ తేదీ లోగా నల్లగొండ దేవాదాయ సహాయ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

### భక్తి శ్రద్ధలతో శ్రావణ మాస పూజలు

నేరేడుచర్ల, ఆగస్టు 10 : శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు శ్రీనివాస శాస్త్రి స్వామి వారి విగ్రహాలను అలంకరించి పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్-3 కాల్వలో పూడిక తొలగింపు

నేరేడుచర్ల ఆర్–3 కాల్వలో జేసీబీతో పూడిక తీయిస్తున్న ఎన్ఎస్పీ అధికారులు

నేరేడుచర్ల, ఆగస్టు 10 : పట్టణం నుంచి ప్రవహిస్తున్న ఆర్–3 కాల్వలో శనివారం ఎన్ఎస్పీ అధికారులు వ్యర్థాలు, పూడికను తీయించారు. కాల్వ కట్ట పక్కన నిర్మాణాల వల్ల చెత్త, మురుగు, వ్యర్థాలు, పిచ్చి మొక్కలతో నిండిపోవడం వల్ల కాల్వ సామర్థ్యం కన్నా తక్కువ నీరు విడుదల చేస్తున్నప్పటికీ ఇండ్లలోకి వరద వస్తున్నది. అదే విధంగా కాల్వ చివరి భూములకు కూడా నీరు అందడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాగర్ నీళ్లు కాల్వ సమీపంలోని ఇండ్లు, వీధులు, పంట పొలాల్లోకి వస్తున్నాయని ఈనెల 9న వివిధ పత్రికల్లో ప్రచురితమవడంతో స్పందించిన ఎన్ఎస్పీ అధికారులు సమస్య పరిష్కారం కోసం కాల్వలోని పూడికను తీయించారు.

## ఆదర్శ వివాహం

ప్రేమ జంటకు ఆదర్శ వివాహం చేస్తున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు

బొడ్రాయిబజార్, ఆగస్టు 10 : ఆత్మకూర్.ఎస్ మండలం దాచారం గ్రామానికి చెందిన కట్టోజు అనిల్, సవడం చైతన్య కొన్నేండ్లుగా ప్రేమించుకుంటుండగా ఇరువురి కులాలు వేరు కావడంతో ఇంట్లో పెద్దలు అంగీకరించలేదు. దీంతో వారు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులను ఆశ్రయించారు. ఇరువురు మేజర్లు కావడంతో వారికి కౌన్సెలింగ్ ఇచ్చి జిల్లా కేంద్రంలోని చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రేమజంటకు పూలదండలు మార్చి శనివారం వివాహం జరిపించారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్ ఇఫ్టూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, బీటీసీ జిల్లా కార్యదర్శి దేశోజు మధు, పీవైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, పట్టణ నాయకులు ఉన్నారు.

## పదో తరగతి మిత్రుడికి ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

మఠంపల్లి, ఆగస్టు 10 : మండల కేంద్రానికి చెందిన నరేందర్ చారి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతుండగా అతడితో కలిసి స్థానిక వీవీ హైస్కూల్‌లో పదో తరగతి చదివిన మిత్రులు రూ.41వేలు సేకరించి శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా బ్యాచ్‌లో ఎవరికి ఆపద వచ్చినా అండగా ఉంటామని తెలిపారు.

## రొయ్యల లోడ్ బోల్తా

జాతీయ రహదారిపై బోల్తాపడిన రొయ్యల వాహనం

కోదాడ రూరల్, ఆగస్టు 10 : మండల పరిధిలోని దొరకుంట శివారు ఎన్‌హెచ్ 65పై శనివారం రాత్రి రొయ్యల లోడుతో వెళ్తున్న బొలేరో వాహనం బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు రొయ్యల లోడ్‌తో వెళ్తున్న బొలేరా వాహనం దొరకుంట శివారు చెరువు సమీపంలోకి రాగానే టైరు పేలి బోల్తా కొట్టింది. విషయం తెలుసుకున్న స్థానికులు రొయ్యల ట్రేల కోసం ఎగబడ్డారు. హైవే పెట్రోలింగ్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వారిని చెదరగొట్టారు. ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

## ఊర ముత్యాలమ్మకు తొలి బోనం

బొడ్రాయిబజార్, ఆగస్టు 10 : జిల్లా కేంద్రంలో రేపటి బోనాల పండుగను పురస్కరించుకొని ఊర ముత్యాలమ్మ అమ్మవారికి 25వ వార్డుకు చెందిన కోడి లక్ష్మయ్య–నర్సమ్మ ఇంటి నుంచి కోడి శివ అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

### హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

బొడ్రాయిబజార్, ఆగస్టు 10 : సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని హాస్టళ్లలో శనివారం సర్వే నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో వినోద్‌కుమార్, వినయ్, మధు, గణేశ్, సంతోశ్, సందీప్ తదితరులున్నారు.

### శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి : పీడీఎస్‌యూ

బొడ్రాయిబజార్, ఆగస్టు 10 : ఈ నెల 16, 17, 18 తేదీల్లో సిద్దిపేటలో నిర్వహించే పీడీఎస్‌యూ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేశ్ పిలుపునిచ్చారు. శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను శనివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, సింహాద్రి, పిడమర్తి భరత్, పూజిత, మహేశ్వరి, స్వాతి, సంధ్య, మహేశ్ ఉన్నారు.

## ఆటో బోల్తా.. వ్యక్తి మృతి

- ముగ్గురికి గాయాలు

కోదాడ రూరల్, ఆగస్టు 10 : పట్టణంలోని బాలాజీనగర్ వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో శుక్రవారం ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి చెందగా ముగ్గురికి గాయాలయ్యాయి. పోలీసులు శనివారం తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకూరు మండలం కట్టకొమ్ముగూడెం గ్రామానికి చెందిన సందరబోయిన నాగరాజు తన ఆటోలో ప్రయాణికులతో హుజూర్‌నగర్ నుంచి కోదాడకు వస్తుండగా బాలాజీనగర్ వద్దకు రాగానే ఆటో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో కట్టకొమ్ముగూడెం గ్రామానికి చెందిన మాదంశెట్టి కోటేశ్వర్‌రావు(61)కు తీవ్ర గాయాలు కాగా అతడి బంధువులు కళావతి, వీరమ్మ, గంగరాజు, రమలకు స్వల్ప గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ కోటేశ్వర్‌రావు మృతి చెందాడు. కుమారుడు రత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఏ.రంజిత్ తెలిపారు.

### చికిత్స పొందుతూ..

నేరేడుచర్ల, ఆగస్టు 10 : పట్టణానికి చెందిన ఆర్.లక్ష్మీనారాయణ నల్లగొండ ప్రభుత్వ జనరల్ దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ రవీంద్రనాయక్ శనివారం తెలిపారు. గత నెల 23న మిర్యాలగూడ ప్రభుత్వ దవాఖానలో చేరేముందు ఆర్.లక్ష్మీనారాయణ రికార్డులో పేరు నమోదు చేసుకున్నాడని, అక్కడ పరిస్థితి విషమించడంతో నల్లగొండ దవాఖానకు పంపగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడని తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాలు తెలియకపోవడంతో మృతదేహాన్ని మార్చురీలో ఉంచారని, ఎవరైనా గుర్తిస్తే నల్లగొండ ఏరియా ఆసుపత్రి, నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

### నాటుకోళ్లను చంపారని పోలీసులకు ఫిర్యాదు

కోదాడ రూరల్, ఆగస్టు 10 : ఎలుకల మందు పెట్టి నాటుకోళ్లను చంపారని ఓ మహిళ కోదాడ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన గీతకు 30 నాటు కోళ్లు ఉన్నాయి. వారి ఇంటి సమీపంలో ఉన్న పొలానికి చెందిన రైతు ఎలుకల కోసం పెట్టిన మందు కోళ్లు తిని చనిపోయాయి. దీంతో తన కోళ్లను చంపేందుకే మందు పెట్టారని మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

केनरा बैंक Canara Bank
A Government of India Undertaking
సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్ నార్త్, రికవరీ సెక్షన్, హైదరాబాద్, IV అంతస్తు, శాంతి థియేటర్ ఎదురుగా, నారాయణగూడ, హైదరాబాద్ - 500 029
ఇ–వేలం అమ్మకం ప్రకటన
ఇ–వేలం తేది మరియు సమయం: 28.08.2024 ఉ.11.30 గం. నుండి మ.12.30 గం. వరకు
ధరావతు డిపాజిట్‌కు చివరి తేది:26.08.2024 సా. 5.00 గం.కు.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6), రూలు 9(1)కు గల నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ–వేలం అమ్మకం ప్రకటన.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్(ల)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ఛార్జి చేయబడినట్టి, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే సంభావిత/భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువ తెలిపిన స్థిరాస్తి కెనరా బ్యాంక్‌కు చెల్లించవల్సిన దిగువతెలిపిన బకాయిలు మరియు వాటిమీద వర్తింపజేయని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలను రాబట్టుకునేందుకు "ఎక్కడ ఏది ఎలా ఉన్నవి, అక్కడ అవి అలానే" ప్రాతిపదికన విక్రయించబడతాయి.
రుణగ్రహీత(ల) పేరు: మెసర్స్ భద్ర నేచురల్ ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిజిస్టర్డ్ కార్యాలయం: సర్వే నెం.303/ఎ, పెదకాపర్తి, చిట్యాల (మం), నల్గొండ జిల్లా, తెలంగాణ-508114. డైరెక్టర్లు & హామీదారులు: శ్రీమతి సిహెచ్. కిరణ్మయి, భర్త శ్రీ సిహెచ్. సహదేవ రావు, ఇంటి నెం.ఎ-9, ఎన్ఎస్‌పి క్యాంప్, సాయి బాబా టెంపుల్ వెనుక, హుజూర్‌నగర్, నల్గొండ-508204. శ్రీ సిహెచ్. పి.ఎ.ఎస్ చౌదరి, తండ్రి శ్రీ సిహెచ్. సహదేవ రావు, ఇంటి నెం.ఎ-9, ఎన్ఎస్‌పి క్యాంప్, సాయి బాబా టెంపుల్ వెనుక, హుజూర్‌నగర్, నల్గొండ-508204. శ్రీ సిహెచ్ శ్రీహరి, తండ్రి స్వర్గీయ సుబ్బారావు, ఇంటి నెం.18-158/1, దీక్షిత్‌నగర్, హుజూర్‌నగర్ మండలం, నల్గొండ-508204. శ్రీ అరబండి కృష్ణారావు, తండ్రి శ్రీ వెంకట్ రామయ్య, ఇంటి నెం.ఎ-9, ఎన్ఎస్‌పి క్యాంప్, సాయి బాబా టెంపుల్ వెనుక, హుజూర్‌నగర్, నల్గొండ-508204. శ్రీమతి ఎం.సరిత, భర్త స్వర్గీయ ఎం. రాంగోపాల్ రావు, ఇంటి నెం.1-3-68, ప్లాట్ నెం.203, హేమ భాస్కర రెసిడెన్సీ, స్ట్రీట్ నెం.6, హబ్సీగూడ, హైదరాబాద్-500007. శ్రీ చావ సహదేవరావు, తండ్రి శ్రీ చావ నారాయణ, ఇంటి నెం.ఎ-9, ఎన్ఎస్‌పి క్యాంప్, సాయి బాబా టెంపుల్ వెనుక, హుజూర్‌నగర్, నల్గొండ-508204. శ్రీ మడతనపల్లి నర్సింహరావు, తండ్రి శ్రీ ఎం.వీరయ్య, చైతన్య స్కూల్ స్ట్రీట్, బస్‌స్టాండ్ సమీపాన, హుజూర్‌నగర్, నల్గొండ-508204. శ్రీమతి అరబండి సీతమ్మ, భర్త శ్రీ వెంకట్ రామయ్య, ఇంటి నెం.ఎ-9, ఎన్ఎస్‌పి క్యాంప్, సాయి బాబా టెంపుల్ వెనుక, హుజూర్‌నగర్, నల్గొండ-508204. మెసర్స్ భద్ర నేచురల్ ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇంటి నెం.2-2-374/32/ఎ, ప్లాట్ నెం.32, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ సాయి నగర్, రోడ్ నెం.8, నాగోలు, హైదరాబాద్-500068.
11.10.2023 నాటికి మొత్తం బకాయిలు: రూ.12,98,53,152.95/– (పన్నెండు కోట్ల తొంభై ఎనిమిది లక్షల యాభై మూడు వేల ఒక వంద యాభై రెండు రూపాయల తొంభై ఐదు పైసలు మాత్రమే) మరియు 11.10.2023 నుండి వర్తింపజేయని వడ్డీ మరియు దానిపై బ్యాంక్ ఛార్జీలు.
తెలిసినంత మేరకు ఎన్‌కంబ్రెన్స్‌లో ఏదైనా ఉన్నట్లయితే వాటితో పాటు స్థిరాస్తి యొక్క పూర్తి వివరణ మరియు వివరాలు.
(ఎ) SRO, సరూర్‌నగర్ వద్ద రిజిష్టరయి డాక్యుమెంట్ నెం. 2746/2017చే కవరై చావ సహదేవరావు పేరిట రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ (గ్రా॥) & (మం॥), యాదవ్‌నగర్ వద్ద సర్వే నెం. 9/1/F వద్ద గల ప్లాటు నెం. 104లో "ఓం శ్రీ సాయి రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్, 266.67 చ॥గజాలలో నుండి 25.00 చ॥గజాల అవిభాజ్య భూమి భాగంతోపాటు కారు పార్కింగ్‌తో బాల్కనీలు మరియు కామన్ ఏరియా కలుపుకొని 900.00 చ॥అ॥ ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్ (ఇంటి నెం. 11-13-527/2/G-1 కలిగి)లో గల ప్లాట్ నెం. G-1. వ్యక్తిగత ప్లాట్ సరిహద్దులు: ప్లాట్ నెం. G-1 సరిహద్దులు - ఉత్తరం: కారిడార్, పైకి పోయే మెట్ల వరస మరియు ప్లాట్ నెం. G-2, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఆస్తి మొత్తానికి సరిహద్దులు: ఉత్తరం: 35'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగు వారి భూమి; తూర్పు: ప్లాటు నెం. 105, పడమర ప్లాటు నెం. 103.
రిజర్వు ధర: రూ. 29,03,175/- ధరావతు: రూ. 3,00,000/- బిడ్ పెంపుదల: రూ. 50,000/-
(బి) ఆస్తి నెం. (1), SRO, చౌటుప్పల్ వద్ద రిజిష్టరయి డాక్యుమెంట్ నెం. 3885/2015 చే కవరై M/s భద్ర నెచురల్ ఫ్రూట్స్ ప్రైవేటు లిమిటెడ్ పేరిట నల్గొండ జిల్లా, చిట్యాల (మం), పెద్దకాపర్తి (గ్రా॥) వద్ద గల సర్వే నెం. 303/B లో నుండి ఎక. 00-20 గుంటల విస్తీర్ణం గల ఇండస్ట్రియల్ భవనములతో పాటు వ్యవసాయేతర భూమి సరిహద్దులు: ఉత్తరం: కందిమల్ల శిశుపాల్‌రెడ్డి మరియు ఎల్లా వెంకటేశం యొక్క భూమి, దక్షిణం: కొండ - ప్రభుత్వ భూమి, తూర్పు: పి.రాజేశ్వర్‌రెడ్డి యొక్క భూమి, పడమర: 24 అ॥ మెటల్ రోడ్డు/ బండ్ల దారి మరియు ఆస్తి నెం. (2): SRO, చౌటుప్పల్ వద్ద రిజిష్టరయి సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 1315/2017 మరియు 6288/2017 (రెక్టిఫికేషన్ డీడ్)చే కవరై చావ ప్రసన్నాంజనేయ శ్రవణ్ చౌదరి పేరిట నల్గొండ జిల్లా, చిట్యాల (మం॥), పెద్దకాపర్తి (గ్రా॥) వద్ద గల సర్వే నెం. 303/B లో నుండి ఎక. 02-00 గుంటల విస్తీర్ణం గల ఇండస్ట్రియల్ భవనములతోపాటు వ్యవసాయేతర భూమి. సరిహద్దులు: ఉత్తరం: కందిమల్ల శిశుపాల్‌రెడ్డి మరియు ఎల్లా వెంకటేశం యొక్క భూమి, దక్షిణం: కొండ, తూర్పు: పి.రాజేశ్వర్‌రెడ్డి యొక్క భూమి, పడమర: M/s భద్ర నేచురల్ ఫ్రూట్స్ ప్రైవేటు లిమిటెడ్ యొక్క భూమి.
రిజర్వు ధర: రూ. 4,16,94,952/- ధరావతు: రూ. 41,70,000/- బిడ్ పెంపుదల: రూ. 50,000/-
(సి) SRO, చౌటుప్పల్ వద్ద రిజిష్టరయి డాక్యుమెంట్ నెం. 557/1979చే కవరై శ్రీమతి అరబండి సీతమ్మ (డైరెక్టర్ శ్రీమతి చావ కిరణ్మయి యొక్క తల్లి), శ్రీ అరబండి కృష్ణారావు (డైరెక్టర్ శ్రీమతి చావ కిరణ్మయి యొక్క సోదరుడు), మరియు శ్రీమతి చావ కిరణ్మయి (డైరెక్టర్) పేరిట సూర్యాపేట జిల్లా, హుజూర్‌నగర్ (T), వద్దగల సర్వే నెం. 190/A (కూలగొట్టిన ఇల్లు)లో నుండి 315.00 చ॥గజాల విస్తీర్ణం గల ఇంటి ప్లాటుపై నిర్మించబడిన రెసిడెన్షియల్ ఇంటి నెం. 18-158/1. సరిహద్దులు (డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: రోడ్డు, దక్షిణం: D.No. 18-151/2, తూర్పు: రోడ్డు, పడమర: బుచ్చిరాములు యొక్క ఆస్తి & D.No. 18-177
రిజర్వు ధర: రూ. 32,13,000/- ధరావతు: రూ. 3,25,000/- బిడ్ పెంపుదల: రూ. 50,000/-
(డి) SRO, హుజూర్‌నగర్ వద్ద రిజిష్టరయి డాక్యుమెంట్ నెం. 3480/2015 మరియు రెక్టిఫికేషన్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4458/2015చే కవరై చావ ప్రసన్నాంజనేయ చౌదరి, S/o. సహదేవరావు డైరెక్టర్ పేరిట సూర్యాపేట జిల్లా, హుజూర్‌నగర్ (T), వద్దగల సర్వే నెం. 445/AA2 వద్ద ఎక. 00-21 గుంటలు (2541.00 చ॥ గజాలు)విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి సరిహద్దులు: ఉత్తరం: మన్నెకూనూరు వీర్రాజు యొక్క భూమి, దక్షిణం: పెన్న కోటయ్య యొక్క భూమి, తూర్పు: R&B హుజూర్‌నగర్ నుండి కోదాడ, పడమర: మోదల పిచ్చయ్య భూమి.
రిజర్వు ధర: రూ. 2,15,98,500/- ధరావతు: రూ. 21,60,000/- బిడ్ పెంపుదల: రూ. 50,000/-
(ఇ) ఎస్ఆర్ఓ హుజూర్‌నగర్ వద్ద రిజిస్టర్ అయిన డాక్యుమెంట్ నెం.1290/2021తో చావ ప్రసన్నాంజనేయ చౌదరి తండ్రి సహదేవ్‌రావు, డైరెక్టర్ పేరున ఉన్న, సూర్యాపేట జిల్లా, మేళ్లచెరువు (పాతది), చింతలపాలెం (న్యూ) (మం), వజినేపల్లి (పాత)/ పులిచింతల కాలనీ (న్యూ) (గ్రా) వద్ద గల సర్వే నెం. 52/VU1లో ఎక.05.01 గుంటల విస్తీర్ణ వ్యవసాయేతర భూమి యావత్తు, సరిహద్దులు:- ఉత్తరం: R&B రోడ్, దక్షిణం: మెసర్స్ వసంత భావన ప్రైవేట్ లిమిటెడ్ & ఎస్.రామచంద్రమూర్తి & ఇతరుల భూమి, తూర్పు: శ్రీ రామ రామచంద్రమూర్తి, శ్రీ రాం ఆంజనేయులు మరియు శ్రీరాంగోపి భూమి, పడమర: మండాడి వెంకట హనుమంతరావు & ఇతరుల భూమి.
రిజర్వు ధర: రూ. 2,13,56,250/- ధరావతు: రూ. 21,36,000/- బిడ్ పెంపుదల: రూ. 50,000/-
రిజర్వుధరలో 10% ధరావతు మొత్తాన్ని అధీకృత అధికారి, కెనరా బ్యాంక్ పేరున డిమాండ్ డ్రాఫ్టు రూపంలో లేదా కెనరా బ్యాంక్, ఖాతా నెం.209272434కు జమ అయ్యేలా IFSC Code: CNRB0008316 కు RTGS/ NEFT/ ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా 26.08.2024న సా.5.00 గం.లోగా చెల్లించాలి. ★ బ్యాంక్‌కు తెలిసిన ఎన్కంబ్రెన్సులు లేవు
నోట్: అధీకృత అధికారి యొక్క ముందస్తు అనుమతితో ఆస్తిని 25.08.2024 ఉ. 11.00 మరియు సా.3.00 గం.మధ్య తనిఖీ చేసుకొనవచ్చును.
ప్రత్యేక సూచన/ హెచ్చరిక: చివరి నిమిషాలు/ సెకండ్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత విచక్షణతో నివారించుకోవలెను. ఏదేని లోపాలకి/ వైఫల్యానికి (ఇంటర్నెట్ అంతరాయం, విద్యుత్ అంతరాయం వగైరా) లకు కెనరాబ్యాంక్ గాని లేదా సర్వీస్ ప్రొవైడర్‌గాని ఎలాంటి బాధ్యత వహించరు. ఇలాంటి పరిస్థితి రాకుండా నివారించుటకు బిడ్డర్లు బ్యాకప్, విద్యుత్ సరఫరా మరియు అవసరమైన అన్ని ఏర్పాట్లు / ప్రత్యామ్నాయాలను ఏర్పాటు చేసుకొనవలెను. తద్వారా అలాంటి పరిస్థితులను అధిగమించి వేలంలో విజయవంతంగా వారు పాల్గొనడానికి వీలు అవుతుంది.*తదుపరి వివరాలకు సంప్రదించండి: చీఫ్ మేనేజర్, కెనరా బ్యాంక్, హైటెక్ అగ్రికల్చర్ ఫైనాన్స్ బ్రాంచి, టెలిఫోన్ నెం. 040-23438636/637, సెల్: 9479940406
తేది:09.08.2024, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

### క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి : రాంరెడ్డి

హుజూర్‌నగర్, ఆగస్టు 10 : క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని కలిగించి పని ఒత్తిడిని తగ్గించడానికి దోహదపడుతాయని పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి అన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు, సిబ్బందికి నిర్వహిస్తున్న క్రీడా పోటీలను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో క్రీడల కార్యదర్శి వెంకటేశ్, న్యాయవాదులు శ్రీనివాస్‌రావు, బాలకృష్ణ, నాగేశ్వర్‌రావు, అంజయ్య పాల్గొన్నారు.

### దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

మేళ్లచెర్వు, ఆగస్టు 10 : మైహోం సిమెంట్ ఇండస్ట్రీస్ యాజమాన్యం గురుదేవ్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో సూర్యాపేట జిల్లాలోని 160 మంది దివ్యాంగులకు రూ.19 లక్షల విలువైన పలు రకాల ఉపకరణాలను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పరిశ్రమ వైస్ చైర్మన్ జూపల్లి వినోద్‌రావు, డైరెక్టర్లు నారంగ్, చౌదరి, జీఎం రామ్మోహన్‌రావు, గురుదేవ్ ట్రస్ట్ చైర్మన్ జగదీశ్, ప్లాంట్ హెడ్ శ్రీనివాస్‌రావు, జీఎం నాగేశ్వర్‌రావు, జగన్నాథరావు, ఏజీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని కల్గి ఉండాలి : ఎస్ఐ ప్రవీణ్‌కుమార్

కోదాడ రూరల్, ఆగస్టు 10 : ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని కల్గి ఉండి తోటివారికి తమ వంతు సాయమందించాలని మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన కుమారుడు భైరవరుద్ర పుట్టినరోజు సందర్భంగా పట్టణ పరిధిలోని అశోక్‌నగర్‌లో గల శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల సేవాశ్రమంలో ఎస్ఐ దంపతులు అన్నదానం చేశారు. సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ను కలిసిన టీఎంయూ నాయకులు

సూర్యాపేట అర్బన్, ఆగస్టు 10 : ఆర్టీసీ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఆదనపు బాధ్యతలు చేపట్టిన సి.వినోద్ కుమార్‌ను ఆయన కార్యాలయంలో టీఎంయూ రాష్ట్ర నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి, ముఖ్య సలహాదారుడు బోయపల్లి యాదయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నరేందర్, రాష్ట్ర కార్యదర్శులు పుల్లయ్య, జి.అంజయ్య, నల్లగొండ రీజనల్ అధ్యక్షుడు చింతపల్లి వెంకన్న, రాష్ట్ర కార్యదర్శి, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు సుంకరి శ్రీనివాస్, రీజనల్ కార్యదర్శి ఎస్ఎస్ గౌడ్, ముఖ్య నాయకులు కలిసిన వారిలో ఉన్నారు.

### ఆంజనేయస్వామి ఆలయంలో డీసీపీ ప్రత్యేక పూజలు

అర్వపల్లి, ఆగస్టు 10: మండల పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో గల ఆంజనేయస్వామి ఆలయంలో మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ – మాలిని దంపతులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. డీసీపీ సొంత గ్రామం కావడంతో శ్రావణమాసం సందర్భంగా గ్రామస్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎగ్గడి యాదయ్య, మాజీ సర్పంచ్ జాల నర్సయ్య, పరుశరాములు, లింగయ్య, మల్లమ్మ పాల్గొన్నారు.

### మురుగు కాల్వలో చెత్త తొలగింపు

అర్వపల్లి, ఆగస్టు 10 : జాజిరెడ్డిగూడెం మండలంలోని ఒకటో వార్డులో మురుగు కాల్వలో గత కొన్ని నెలలుగా చెత్త పేరుకుపోయిందని కాల్వ దుస్థితిపై వాట్సాప్ గ్రూపుల్లో స్థానికులు వీడియోలు షేర్ చేశారు. స్పందించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి నెహ్రూనాయక్ శనివారం జేసీబీతో పేరుకుపోయిన చెత్తను తీయించారు.

### 'కళాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలి'

బొడ్రాయిబజార్, ఆగస్టు 10 : తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నకిరేకంటి కిరణ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు ఎర్ర అనుదీప్ కోరారు. తెలంగాణ కళావేదిక జిల్లాశాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సాయి బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హాజరయ్యారు.

### సీసీ కెమెరాలతో నేరాలను అరికట్టవచ్చు : ఎస్ఐ మధు

మద్దిరాల, ఆగస్టు 10 : సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడంతో నేరాలు, దొంగతనాలను అరికట్టవచ్చని ఎస్ఐ మధు తెలిపారు. మండల కేంద్రంలో ప్రజలకు సీసీ కెమెరాలపై శనివారం అవగాహన కల్పించారు. షాపు యజమానులు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని సూచించారు. మండలంలో అపరిచిత వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియోక్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638